ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09.10.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి విడత నోటిఫికేషన్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో, అన్ని జిల్లాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యింది.
2. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఛలో బస్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టింది.
3. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ మధ్యాహ్నం హైకోర్టులో విచారణ జరుగుతుంది.
4. కేంద్ర IT, కమ్యూనికేషన్ల శాఖ సహకారంతో హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మిస్ ఇన్ఫర్మేషన్, ఫేక్ న్యూస్ సవాళ్ళపై మీడియా కార్యశాలను నిర్వహించింది.

--------------------------------

**తెలంగాణ - నోటిఫికేషన్**

గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈరోజు మొదటి విడత నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ZPTCలు), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (MPTCలు), గ్రామ పంచాయతీలకు ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో జరుగుతాయి. రాష్ట్రంలోని మొత్తం 565 జెడ్పీటీసీలు, 5,749 ఎంపీటీసీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనుండగా...... తొలివిడతలో 292 జడ్పీటీసీ, 2,963 ఎంపీటీసీ

స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. నామినేషన్ల స్వీకరణ ఈ రోజు నుంచి ఈ నెల 11 వరకు కొనసాగుతుంది.

**ఎస్ఎస్డీ/ పీటీసీ హైదరాబాద్**

---------------------------

**యాదాద్రి పరిశీలన**

యాదాద్రి-భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా యాదగిరి గుట్టలో ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, కౌంటర్లు, హెల్ప్ డెస్క్ లు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. మరోవైపు.. మోటకొండూర్ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు.

పీటీసీ, యాదాద్రి

-------------------------------------

**కరీంనగర్ ఎలక్షన్స్**

కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయింది. మొదటి దశలో జిల్లాలోని హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో 6 జెడ్పీటీసీ స్థానాలు, 70 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రిటర్నింగ్ అధికారి అలిశెట్టి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... రాజేంద్ర ప్రసాద్**

**పీటీసీ, కరీంనగర్**

--------------------------

**హైదరాబాద్ బీఆర్ఎస్**

పెంచిన బస్సు చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ లో 'చలో బస్ భవన్' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సహా పలువురు మాజీ మంత్రులు,

నేతలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ముషీరాబాద్ లోని బస్ భవన్‌కు వెళ్ళారు. అనంతరం తారక రామారావు, హరీశ్ రావు, మాజీ మంత్రులు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో భేటీ అయ్యారు. చార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒక పిటిషన్ ను సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర చేస్తోందని తారక రామారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 వేల 246 కోట్ల రూపాయల ఆర్టీసీ గ్రాంట్‌ను విడుదల చేసిందని గుర్తు చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

**పీటీసీ, హైదరాబాద్**

-----------------------------

**ఎలక్షన్స్ హైకోర్టు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హై కోర్టు ఇవాళ తీర్పు వెలువరించనుంది. చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఈ మధ్యాహ్నం కేసు విచారణను చేపట్టనుంది. నిన్న పిటిషనర్లు, ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు పూర్తయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరగా ధర్మాసనం నిరాకరించింది. ఈరోజు న్యాయస్థానం మిగిలిన పిటిషనర్లు, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా, వ్యతిరేకంగా దాఖలైన ఇంప్లీడ్ పిటిషన్లపై వాదనలు విననుంది. ప్రభుత్వం అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

**పీటీసీ, హైదరాబాద్**

-------------------------

**కాంగ్రెస్ అభ్యర్థి**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉపఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వి. నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ నిన్న రాత్రి అధికారికంగా ప్రకటించింది. నవంబరు 11న ఈ

స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

పీటీసీ, హైదరాబాద్

-------------------------

**పోలియో**

ఈనెల 12వ తేదీన రాష్ట్రంలోని 6 జిల్లాల్లో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారు. దేశ వ్యాప్తంగా 290 జిల్లాలలో ఈ కార్యక్రమం జరుగుతుండగా మన రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలు ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

డెస్క్

----------------------------

**పొగాకు క్యాంపెయిన్**

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ - ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలిసి ఈరోజు పొగాకు రహిత యువత ప్రచారం 3.0 ను ప్రారంభించింది. ఈ ప్రచారం పొగాకు రహిత తరం అనే ప్రభుత్వ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఒక కీలకమైన చర్య అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. పొగాకు వాడకాన్ని నిరోధించడం, మానేయాలనుకునే వారికి మద్దతునివ్వడం, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో ఆరోగ్యకర సంస్కృతిని ప్రోత్సహించడం, పిల్లలు, యువతకు సాధికారత కల్పించడం ఈ ప్రచారం లక్ష్యమని ఆ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

**పొగాకు నియంత్రణ**

పొగాకు నియంత్రణ అవశ్యకతను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం పట్ల పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత టుబాకో కంట్రోల్ "హీరో" మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. టుబాకో ఫ్రీ ఇండియా గా భారతావని ఉన్నపుడే.. విద్యార్థులు, యువత ఆరోగ్య భారత్ ను ఆవిష్కరించ గలుగుతారని మాచన రఘునందన్ అన్నారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... రఘునందన్

**ఎస్ డీపీ**

------------------------

**AI**

కేంద్ర IT, కమ్యూనికేషన్ల శాఖ సహకారంతో హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మిస్ ఇన్ఫర్మేషన్, ఫేక్ న్యూస్ సవాళ్ళపై మీడియా కార్యశాలను నిర్వహించింది. నగరంలోని ISB క్యాంపస్ లో జరిగిన ఈ కార్యశాలలో తప్పుడు సమాచారాన్ని, తప్పుడు వార్తలు తప్పుడు కంటెంటును గుర్తించటంలో AI పాత్ర గుర్తించటం వంటి కీలక అంశాలను నిపుణులు చర్చించారు. AI ద్వారా సృష్టించే వీడియో, ఆడియోలను గుర్తించటం వంటి ఆసక్తికర అంశాలూ చర్చకు వచ్చాయి. ISB డాటా సైన్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.మనీష్ గాంగ్వార్, గూగుల్ ప్రతినిధులు సచిన్ కక్కర్, సురభి మాలిక్ తదితరులు, ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు ఈ కార్యశాలలో పాల్గొన్నారు.

**MSL**

-----------------------------

**జూ ర్యాలీ**

హైదరాబాద్ లోని నెహ్రూ జంతు ప్రదర్శన శాలలో వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సందర్భంగా నిన్న "జూ రన్" ర్యాలీని నిర్వహించారు. జూ పార్క్ క్యూరేటర్ జె. వసంత ప్రధాన ద్వారం వద్ద ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జూ చుట్టూ ఉన్న అన్ని జంతువుల ఆవరణలను కవర్ చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. వన్యప్రాణులను కాపాడండి, అడవిని కాపాడండి అనే నినాదాలు చేస్తూ జూ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

పీఎన్

-----------------------

**వాతావరణం**

హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నిజామాబాద్ సహా 13 జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈమేరకు ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. హైదరాబాద్ లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, ఉరుములతో కూడిన వర్షం కురవవచ్చని అంచనా వేసింది.

పీఎన్

----------------------------

**ఆసిఫాబాద్ పులి**

ఆసిఫాబాద్ జిల్లాలో మళ్లీ పులి ఆనవాళ్లు కనిపించాయి. నిన్న రాత్రి కాగజ్ నగర్ మండలం, ఇస్గాం గ్రామ సమీపంలోని పొలాల్లో పులి ఒక ఆవును చంపేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై కాగజ్ నగర్ ఎఫ్.డి.ఓ సుశాంత్ సుఖదేవ్ ను వివరణ అడగ్గా పులి అడుగులను గుర్తించామని అన్నారు.

పీటీసీ, ఆసిఫాబాద్

-------------------------

**పోస్టల్ డే**

ఈరోజు ప్రపంచ తపాల దినోత్సవం (World Post Day). స్విట్జర్లాండ్ లోని బెర్న్ లో 1874లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (UPU) స్థాపనకు గుర్తుగా అదే రోజున ప్రతి సంవత్సరం అక్టోబర్ 9వ తేదీతన ప్రపంచ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**డెస్క్**

------------------------